విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 20 ఏప్రిల్ 2025 | 8 పేజీలు

ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ప్రమాదం

గ్రామపంచాయతీలు, పురపాలకల్లో ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలు : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శని వారం మెరుగైన పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేక లక్ష్యంతో కార్యక్రమాలను అమలు చేయడం జరుగు తున్నదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న

- 2వ పేజీలో

గత పాలకులు..

గోవుల గడ్డినీ వదల్లేదు

: టిటిడి ఛైర్మన్ బీ.ఆర్. నాయుడు

2లో

స్వచ్ఛ ఆంధ్రకు కృషి చేద్దాం

- పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత: కలెక్టర్ , ఎమ్మెల్యే

2లో

అన్యమత ఉద్యోగులపై

టిటిడి తొలి బదిలీ వేటు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలో అన్య మతస్తులు పనిచేయకుండా తొలగిస్తామని గతంలో సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటన అమల్లోకి వచ్చింది. ఈ మేరకు టీటీడీ పరిధిలో ఉన్న సంస్థలో పనిచేస్తున్న అన్యమతస్తులను తొలగించే ప్రక్రియను టిటిడి ప్రారంభించింది. ఇందులో భాగంగా ఇవాళ

2లో

గోవుల గడ్డినీ వదల్లేదు

విశాలాంధ్ర - తిరుపతి : టిటిడి గోశాలలో గోవులకు పెట్టే గడ్డిని కూడా గత పాలకులు వదలలేదని టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు మాట్లాడారు. టిటిడి గోశాలలో ఆల్ ఇండియా గోసంరక్షణ సంస్థ ప్రధాన కార్యదర్శి, టిటిడి గోసంరక్షణ పూర్వ సభ్యులు కోటి శ్రీధర్, టిటిడి బోర్డు సభ్యులు, మీడియాతో కలిసి ఛైర్మన్ శనివారం పరిశీలించారు. ప్రస్తుతం గోవులకు అందుతున్న దాణా, త్రాగునీరు, పరిశుభ్రత, అవసరమైన వైద్యం జరుగుతుందా తదితర అంశాలను గోశాల ఇంఛార్జి డైరెక్టర్ శ్రీనివాసులును అడిగి తెలుసుకున్నారు. గోశాలలో గోవులు, పేయ దూడలు ఉంటున్న షెడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. టిటిడి గోశాలపై కోర్టుల్లో పిల్స్ దాఖలు చేస్తామని కొంత మంది ఫోన్ లు చేస్తున్నారని, వారిని ఒకటే కోరుతున్నా, గత ఐదేళ్ల పాలనలో టిటిడిలో జరిగిన నిధుల స్వాహా, అవకతవకల అంశాలను జోడించి కోర్టుల్లో కేసులు దాఖలు చేసే వారికి పూర్తి సహకారం అందిస్తామని ఛైర్మన్ చెప్పారు . గతంలో పింక్ డైమండ్ మీద కోర్టులో కేసు వేశారని, ఆ కేసు ఏమైందని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక టిటిడిలో ఎలాంటి అవినీతి జరుగలేదని తాను హామీ ఇస్తున్నానని చెప్పారు. టిటిడిలో గత 10 నెలల్లో ఏమి జరుగకపోయినా ఏదో జరిగిపోతున్నట్లు కొంత మంది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్న గ్లోబల్ ప్రచారం, డైవర్షన్ పాలిటిక్స్ చేయడం సరికాదని సూచించారు. 2023-24 ఏడాదిలో అప్పట్లో టిటిడి గోసంరక్షణ సలహాదారు శ్రీ కోటి శ్రీధర్ చెప్పిన మాటలను చూస్తుంటే , టిటిడి గోశాలలో జరిగిన అవకతవకలపై మాకు తెలిసింది కొంతే, ఇంకా చాలా ఉందని చెప్పారు. టిటిడి గోశాల గోవులను కూడా ఒంగోలులో అమ్ముకున్నట్లు తెలుస్తోందన్నారు. గతంలో టిటిడి గోశాల సంచాలకులుగా పనిచేసిన డా. హరినాథ్ రెడ్డి టిటిడి గోశాలను సొంత ఎస్టేట్ లాగా భావించి భారీ అవకతవకలకు పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. ఎవరిని గోశాలలోకి రానివ్వకుండా హరినాథ్ రెడ్డి నియంతృత్వంగా వ్యవహరించారన్నారు. వైద్యులను, ఇతరులను గోశాలకు రానివ్వకుండా వేధించారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. టిటిడిలో జరిగిన పలు అవకతవకలపై అవసరమైతే ఏసీబీ విచారణ కోరుతామని ఛైర్మన్ మాట్లాడారు. ఈ సందర్భంగా టిటిడి బోర్డు సభ్యులు శ్రీ జి. భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, టిటిడి గోశాలలో గోవుల సహజ మరణాలపై అసత్య ప్రచారం చేసి, టిటిడి ప్రతిష్టతను పలుచన చేస్తున్న టిటిడి పూర్వ ఛైర్మన్ శ్రీ బి కరుణాకర్ రెడ్డి పై పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టామని, వాటికి సంబంధించిన పూర్తి వివరాలు తమ దగ్గర ఉన్నాయన్నారు. చట్టాలనుండి తప్పించుకోలేరని మాట్లాడారు. టిటిడి గోశాలలో గత పాలకుల పాలనలో ఉన్న పూర్వ సంచాలకులు డాక్టర్ శ్రీ హరినాథ్ రెడ్డి పలు అక్రమాలకు పాల్పడ్డారని గతంలో గోశాల సంరక్షణ సభ్యులుగా పనిచేసిన శ్రీ కోటి శ్రీధర్ ఆరోపించారు. మందులు, గడ్డి, ఇతర రాష్ట్రాల నుండి గోవుల కొనుగోలులో భారీగా అవకతవకలు, గోవులు ప్రసవం అయ్యాక గోవులు ఏమయ్యాయో పూర్తి స్థాయిలో లెక్కలు లేవని ఆయన ఆరోపించారు. టిటిడి గోశాలను వివాదం చేయవద్దని ఆయన కోరారు. ఈ సమావేశంలో టిటిడి బోర్డు సభ్యులు జి.భానుప్రకాశ్ రెడ్డి, శాంతా రామ్, నరేష్ కుమార్, ఆల్ ఇండియా గోసంరక్షణ జనరల్ సెక్రటరీ కోటి శ్రీధర్ పాల్గొన్నారు.

రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్‌ను కలిసిన అంజుమన్ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్గా ఇటీవాలే నియమింపబడిన మదనపల్లికి చెందిన తాజ్ హోటల్స్ గ్రూప్ అధినేత మాజీ సర్పంచ్ పటాన్ ఖాదర్ ఖాన్ ను శనివారం రోజున పట్టణంలోని అంజుమన్ కమిటీ కార్యదర్శి ఇబ్రహీం వైస్ ప్రెసిడెంట్ జాఫర్ ఖాన్ సయ్యద్ ఇస్మాయిల్ ఆరిఫ్ హుస్సేన్ కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా అంజుమన్ కమిటీ కార్యదర్శి ఇబ్రహీం మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లే వారికి అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని వారికి ట్రైనింగ్ ఇచ్చి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి హజ్ యాత్రకు పంపడానికి కమిటీ కృషి చేయాలని కోరడం జరిగిందన్నారు ముఖ్యంగా రవాణా వసతికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు కమిటీ వారు చేయాలని కోరడం జరిగిందన్నారు హజ్ యాత్రకు వెళ్లే వారికి రాష్ట్ర ప్రభుత్వమిచ్చే ప్రోత్సాహాన్ని ప్రతి ఒక్కరికి అందించాలని కమిటీ డైరెక్టర్ పటాన్ ఖాదర్ ఖాన్ కు విన్నవించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

స్వచ్ఛ ఆంధ్రకు కృషి చేద్దాం

విశాలాంధ్ర - గూడూరు: ప్రతినిత్యం అనేక ఎలక్ట్రికల్ వస్తువులు వాడుతూ ఉంటామని అవి చెడిపోయిన తర్వాత ఎక్కడంటే అక్కడ వేయకుండా పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని ఈ వేస్ట్ వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని ప్రజలందరూ సహకరించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ,గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కోరారు . గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో పురపాలక సంఘ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ వేస్ట్ వ్యర్థాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ,సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డి.ఎస్.పి గీతా హాజరయ్యారు. ముందుగా కలెక్టర్, ఎమ్మెల్యే మొక్కలను నాటారు. ఈ వేస్ట్ స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి నుండి స్వర్ణ ఆంధ్ర , స్వచ్చంద్ర కార్యక్రమం ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తుందన్నారు. ఈ నెలలో ఈ వేస్ట్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మనం నిత్యం వాడే ఎలక్ట్రికల్ వస్తువులు చెడిపోయిన తర్వాత ఎక్కడంటే అక్కడ వేయడం వల్ల అవి పర్యావరణానికి హాని కలిగిస్తున్నాయని దానివల్ల మనకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. .పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని గతంలో కూడా అనేక కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. పాడైపోయిన ఎలక్ట్రికల్ వస్తువులు పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని ఇది మన అందరి ఆరోగ్యం కోసం అన్నారు. ఉద్యోగస్తులు తమ కార్యాలయాలు వ్యాపారస్తుల తమ దుకాణాలు ప్రజలు చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నాయకులు ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు .అనంతరం గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ నియోజక వర్గంలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం జిల్లా కలెక్టర్ సమస్యల పరిష్కారానికి , గూడూరు నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పారిశుద్ధ్య కార్మికులకు మేమెంటోలు అందజేశారు.అనంతరం పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు .అనంతరం గూడూరు పట్టణంలో ఈ వేస్ట్ పై అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ , ఎమ్మెల్యే సునీల్ కుమార్ , సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా , తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణం నుండి టవర్ క్లాక్ సెంటర్ వరకు సాగింది.అనంతరం చెరువు కట్టను కలెక్టర్ ,ఎమ్మెల్యే పరిశీలించారు.వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే, కలెక్టర్ కి తెలియచేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ,తాసిల్దార్ చంద్రశేఖర్ ,నాయకులు పులిమి శ్రీనివాసులు ,బిల్లు చెంచురామయ్య, రహీం ,మస్తాన్ నాయుడు ,శ్రీనివాసులురెడ్డి,లీలావతి,భారతి,జలీల్,మోహన్‌రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణానికి ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి) స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ నెల మూడో శనివారం ఈ- చెక్ థీమ్ తో నిర్వహించిన కార్యక్రమాన్ని చిత్తూరు నగరపాలక కార్యాలయంలో కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మేయర్ ఎస్. అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ ప్రారంభించారు. చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఈ - చెక్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రతినెల మూడో శనివారం మెరుగైన పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేక లక్ష్యంతో ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. నెలరోజుల పాటు క్షేత్రస్థాయిలో ఎలక్ట్రానిక్ వేస్ట్ నిర్వహణలో భాగంగా ఈ చెక్ కార్యక్రమాన్ని అన్ని నగర, పుర పాలక సంస్థల పరిధిలో, గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో సుమారు 5వేల మెట్రిక్ టన్నుల ఈ-వేస్ట్ ఉత్పత్తి అవుతుందని అంచనా ఉందన్నారు. వీటిని సరైన పద్ధతుల్లో రీసైక్లింగ్ చేయకపోవడం వల్ల సల్ఫర్, ఇతర ప్రమాదకర మూలకాలు భూమిలో, వాతావరణంలో కలుస్తోందన్నారు. ఈ - వేస్ట్ ఎలక్ట్రానిక్ పరికరాలు నియంత్రించడంలో భాగంగా రానున్న నెల రోజులపాటు క్షేత్రస్థాయిలో చేపట్టనున్న ఈ చెక్ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తమ గృహాలు, దుకాణాల్లోని వృథాగా ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాల పరిధిలోని సచివాలయాల్లో అప్పగించాలని కోరారు. ఇలా సేకరించిన ఈ వ్యర్థాలను ప్రైవేటు వెండర్స్ ద్వారా హానికరం కాని రీతిలో రీసైక్లింగ్ చేయడం జరుగుతుందన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ, పారిశుద్ధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం మంచి నిర్ణయం అన్నారు. మంచి పనులు చేస్తున్న ప్రభుత్వానికి, అధికారులకు ప్రజలు సహకరించాలని, రానున్న నెల రోజులపాటు చేపట్టనున్న ఈ-చెక్ కార్యక్రమాల్లో భాగంగా ప్రజలు తమ వద్దనున్న పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను సచివాలయాల్లో అందించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజల సహకరించి కాలుష్యం లేని చిత్తూరు నగరంగా మార్చేందుకు అధికారులు, ప్రజలు సమన్వయంతో కృషి చేయాలన్నారు.నగరపాలక కార్యాలయంలో చేపట్టిన ఈ చెక్ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు అధికారులు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని పిలుపునిచ్చారు. జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు కొబ్బరినూనె, సబ్బులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, ఎంహెచ్వో డా. లోకేష్, నగర పాలక అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

టిటిడి తొలి బదిలీ వేటు

(మొదటి పేజీ తరువాయి) ఓ విద్యా సంస్థలో ప్రిన్సిపాల్ స్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగిని బదిలీ చేస్తూ టిటిడి ఉత్తర్వులు ఇచ్చింది. తిరుమల వెంకటేశ్వర స్వామికి ఉన్న పవిత్రతను దృష్టిలో ఉంచుకొని టిటిడి పరిధిలో అన్యమత ఉద్యోగులు లేకుండా చూస్తామని గతంలో సీఎం చంద్రబాబు ప్రకటించారు దీంతో టీటీడీ ఆ మేరకు తమ పరిధిలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగుల్ని బదిలీ చేసే ప్రక్రియ ప్రారంభించింది ఇందులో భాగంగా ఇవాళ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న జి.అసుంతను బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకుంది పద్మావతి మహిళ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌ను నరసింగాపురంలోని ఆయుర్వేద ఫార్మసీకి బదిలీ చేస్తూ టిటిడి నిర్ణయం తీసుకుంది ఈ మేరకు సీఈఓ ఆదేశాలు జారీ చేశారు క్రైస్తవ మత సాంప్రదాయాలు పాటిస్తూ పూజ చేయకుండా హారతి ఇవ్వకుండా తీర్థ ప్రసాదాలు తీసుకొని అసుంతపై వచ్చిన ఆరోపణలు నిర్ధారణ కావడంతో ఆమెను డిప్యూటేషన్ పై నరసింగాపురంలోని లోని ఆయుర్వేద ఫార్మసీకి బదిలీ చేస్తున్నట్లు టిటిడి ఈవో ఉత్తర్వులు ఇచ్చారు. ఆమెపై ల్యాబ్ పరికరాల మాయం సహా ఇతర ఆరోపణలు కూడా ఉన్నట్లు టిటిడి తెలిపింది. టీటీడీలో అన్యమత ఉద్యోగులని తొలగించాలని ఎప్పటినుంచో భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు అన్యమత ఉద్యోగుల తొలగింపుకు ఆదేశాలు ఇచ్చారు. ఇప్పుడు టిటిడి వాటిని అమల్లో పెట్టింది.

రాహు-కేతు పూజల్లో సమంత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో శనివారం ప్రముఖ సినీ కథానాయిక సమంత పాల్గొన్నారు. ఆలయ అధికారులు ఈమెకు స్వాగతం పలికారు. రాహు-కేతు పూజల అనంతరం సమంత ప్రత్యేకంగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సమంత మాట్లాడుతూ... తాను నిర్మాతగా నిర్మించిన తొలిచిత్రం శుభం విజయవంతం కావాలని రాహు-కేతు పూజలు చేసుకున్నట్లు ఈ సందర్భంగా ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సతీష్ మాలిక్, ఏపీఆర్వో రవి, సిబ్బంది పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్సులో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర - తిరుపతి: ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్టిఎఫ్) కార్యాలయం ఆవరణలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ-వ్యర్థాలు, చెత్త సేకరణ చేపట్టారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, ఎస్పీ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కపిలతీర్థం సమీపంలోని టాస్క్ ఫోర్సు కార్యాలయంలో సిబ్బంది ఈ-వ్యర్థాల సేకరణ చేపట్టారు. టాస్క్ ఫోర్సు సిబ్బంది శ్రమ దానం చేసి కార్యాలయంలోని వివిధ విభాగాల్లోని ఈ-వ్యర్థాలను సేకరించారు. దీంతో పాటు పరిసర ప్రాంతాల్లోని పిచ్చి మొక్కలు, చెత్త, వ్యర్థాలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. వీటిని త్వరలోనే రీ సైక్లింగ్ చేయడం లేదా తొలగించడం చేస్తామని టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సాయిగిరిధర్, ఏసీఎఫ్ జె.శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ మురళీ కృష్ణ, ఆర్ఎస్ఐలు విశ్వనాథ్, లింగాధర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, PRABHAVATHAMMA BUSIREDDY (Old name) W/o C.Subba Rao, residing at D.No. 10-194/14, Flat No. 206, Vishnu Homes Apartments, B.T.R. Puram, Mangalam, Tirupati, Tirupati District, A.P. I changed my name to Chelikam Prabhavathi. Henceforth, I will be known as CHELIKAM PRABHAVATHI.

బహిరంగ ప్రకటన (నోటీసు)

ఇందు మూలముగా తెలియజేయడం ఏమనగా గుడిపాల గ్రామము నందు శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మరాజుల దేవస్థానము కలదు. ఈ దేవాలయాన్ని దేవాదాయ శాఖ నందు సెక్షన్ 43 క్రింద రిజిస్టర్ చేయదలచినాము. ఇందుకు సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉన్నయెడల సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ చిత్తూరు కార్యాలయము నందు ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలోపు తెలియజేయగలరు.

ఇట్లు,
దేవాలయ ధర్మకర్త,
నాగుబుడి నాగరాజులు నాయుడు

ఈ-వేస్ట్‌ను తొలగించుకుందాం : ఎమ్మెల్యే బొజ్జల

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఈ-వేస్ట్ ను తొలగించుకుని... పట్టణ అభివృద్ధికి సహకరించాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని భాస్కరపేట పురపాలక పాఠశాల ఆవరణలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులుబొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జనవరిలో పరిశుభ్రత - పచ్చదనం, ఫిబ్రవరిలో వేర్వేరుగా చెత్త సేకరణ, మార్చిలో ప్లాస్టిక్ నియంత్రణ థీమ్ తో ప్రజల్లో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ప్రస్తుతం ఈ-వేస్ట్ నియంత్రణ థీమ్ తో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. పురపాలక సిబ్బంది ఎలక్ట్రిక్ దుకాణాల వద్ద వేస్ట్ సేకరించారన్నారు. ఈ-వేస్ట్ ను సచివాలయాల వద్ద కూడా ఇవ్వవచ్చని ఆయన తెలిపారు. ఇలా సేకరించిన వేస్ట్ ను సురక్షితంగా రీ- సైకిల్ చేస్తామన్నారు. ప్రజలు ఈ-వేస్ట్ ను ఇంటి వద్దకు వచ్చే పురపాలక సిబ్బందికి కూడా ఇవ్వవచ్చన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. జన్మభూమి, పరిసరాల పరిశుభ్రత వంటి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ-వేస్ట్ వలన కాలుష్యం పెరుగుతోందన్నారు. దీన్ని నియంత్రించేందుకు ప్రత్యేక కార్యక్రమం రూపొందించారన్నారు. స్వచ్ఛ శ్రీకాళహస్తి సాధనకు అందరూ సహకరించాలని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కోరారు.చెత్తను రోడ్లపై వేయకుండా, తడి, పొడి చెత్త గా వేరు చేసి పురపాలక సంస్థ సిబ్బందికి అందించి... పట్టణ శుభ్రతకు సహకరించాలని పిలుపునిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నపుడే ప్రజలు ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని ఎంతో ఉన్నతాశయంతో నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సుధీర్ రెడ్డి కోరుకున్నారు. స్వచ్ఛ గ్రామాలు, స్వచ్ఛ నగరాల నిర్వహణతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర కల సాకారం అవుతుందన్నారు. చెత్తను సేకరించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. కాగా కార్యక్రమం ప్రారంభంలో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి, పురపాలక కమిషనరు బీవీ గిరికుమార్, పట్టణ ప్రణాళిక అధికారిణి వి.శారద, డీఈ సంజీవకుమార్, శానిటరీ అధికారులు తిరుమలేశ్, బాలకృష్ణ, టీడీపీ నేతలు విజయకుమార్, రంగినేని చెంచయ్యనాయుడు, దశరథాచారి, కంఠా రమేష్, కాసరం రమేష్, వజ్రం కిషోర్, సుబ్బయ్య, గోపినాథ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం ఇవ్వడంలేదు.. రోడ్డెక్కిన మహిళలు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ప్రశాంత్ నగర్‌లో ఉన్న రేషన్ కార్డుదారుల కు రేషన్ బియ్యం ఇవ్వలేదని మైలలు రోడ్డుపై శనివారం రోజున నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 22వ షాపులో మా కార్డులన్ని ఉన్నాయని కానీ మా కార్డులకు గత మూడు నెలలుగా రేషన్ సరుకులు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బంది పెడుతున్నారు ఎందుకు ఇవ్వలేదని నిలదీస్తే మా దగ్గర స్టాకు లేవని సమాధానం చెబుతున్నారు కానీ బియ్యం ఇవ్వకుండానే ఇస్తామని చెప్పి వేలిముద్రలు వేయాలని మాపై ఒత్తిడి చేయడం జరుగుతున్నది మీరు వేలు ముద్రలు వేయకపోతే ఎప్పటికీ మీకు బియ్యం ఇచ్చేది లేదని డీలర్ కృష్ణారెడ్డి గంగాధర్ రెడ్డి మమ్మల్ని బెదిరిస్తున్నారని తెలియజేశారు ఇప్పటికైనా తాసిల్దారు డీలర్లపై చర్యలు చేపట్టి మా బియ్యం మాకు ఇప్పించే విధంగా కృషి చేయాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

నాయుడుపేటలో

దొంగలు హల్ చల్

- భయభ్రాంతులకు గురవుతున్న పట్టణ ప్రజలు !

విశాలాంధ్ర - నాయుడుపేట: తిరుపతి జిల్లా, నాయుడుపేటలో దొంగలు బీరువా తాళాలు పగల గొట్టి చోరికి పాల్పడ్డారు. పట్టణంలోని మంగపతినాయుడు నగర్కు చెందిన కస్తూరయ్య పనికి వెళ్లి సాయంత్రం 6 గంటలకు ఇంటికి వచ్చాడు. ఇంటి తాళం పగలగొట్టి దొంగలు లోపలికి చొరబడి ,ఇంటి లోపల చూడగా బీరువా తాళాలు పగల గొట్టి మూడు సవర్ల బంగారాన్ని దుండగులు దొంగలించుకొని పోయినట్లు బాధితుడు గుర్తించాడు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నాయుడుపేట అర్బన్ సీఐ బాబి పేర్కొన్నారు.

పట్టణంలో రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

- తాసిల్దార్‌కు సిపిఐ వినతి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణ పరిధిలో ఉన్న రేషన్ కార్డుదారులకు రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని సిపిఐ నాయకులు వెంకట రమణారెడ్డి రామ్మూర్తి నాయక్ మున్న శనివారం రోజు తాసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ గత ఐదు నెలలుగా పట్టణ పరిధిలో ఉన్న రేషన్ కార్డుదారులకు రేషన్ బండ్లు సక్రమంగా రేషన్ సరుకులు పంపిణీ చేయడం లేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కార్డులు ఉంటే అన్ని కార్డులకు రేషన్ బియ్యం సప్లై చేస్తుంటే డీలర్లు రేషన్ బియ్యం వేసే బండ్ల వారు కుమ్మక్కై వాటిని పక్కకు మళ్ళించి దొడ్డిదారిన అమ్ముకోవడం జరుగుతుందన్నారు దీనివలన నిరుపేదలకు రేషన్ సరుకులు అందుకు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు ఇప్పటికైనా తాసిల్దార్ డీలర్లపై చర్యలు చేపట్టి సక్రమంగా ప్రభుత్వ విచ్చే సరుకులు అన్నిటిని అంది ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

-డీయస్పీ నరసింహమూర్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని శ్రీకాళహస్తి డీయస్పీ నరసింహమూర్తి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని నందమూరి తారక రామారావు పార్కులో 'స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ సర్వేక్షన్' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పార్కు పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ... స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో చేపడుతోందన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నపుడే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటవ పట్టణ సీఐ గోపి. రెండవ పట్టణ సీఐ వెంకటేశులు, పోలీసులు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

కుంభాభిషేక వేడుకల్లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం వెంకటాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన వినాయకస్వామి ఆలయ కుంభాభిషేక వేడుకల్లో శనివారం స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పాల్గొన్నారు. వెంకటాపురం వాసులు ఈయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ కమిటీ వారు ఈయనకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. దర్శనానంతరం ఈయనకు ఆలయ కమిటీ వారు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా వెంకటాపురం గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు ఆర్వో ప్లాంట్ ను వారం రోజుల్లో ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

దర్జీ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం కైకాలవీధికి చెందిన దర్జీ సి.మోహన్ ఈ నెల 15వ తేదీన అనారోగ్యంతో మృతి చెందడంతో... ఆ సంఘం నేతలు శనివారం మృతుని కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయం చేశారు. ఈ సొమ్ము ను మోహన్ తల్లి రాజమ్మకు అందించారు. భవిష్యత్తులో కూడా మోహన్ కుటుంబానికి అండగా ఉంటామని దర్జీ సంఘం నేతలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవా ధ్యక్షులు చాంద్ భాషా, అధ్యక్షులు అశోక్, గౌరవ సలహాదారులు బాలసుబ్రమణ్యం, శీను, కమిటీ సభ్యులు టీఎం మూర్తి, సుబ్బరాయులు, దస్తగిరి, రాజా, జఫరుల్లా, మురళి, కృష్ణ, సెల్వ, కందస్వామి, నాగ, కుమార్ రాజా, పవిత్ర, బిందు, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు మొక్కను అందించిన రైతు

విశాలాంధ్ర - కార్వేటినగరం : జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ ఎం వి థామస్ కు కార్వేటి నగర్ మండలం ఎన్ ఆర్ కండి గ గ్రామానికి చెందిన జిల్లా రైతు సంఘ అధ్యక్షులు నగలపాటి నాగేశ్వర రాజు, ఎమ్మెల్యే కు మొక్కను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతు నాగేశ్వర రాజు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ చంద్రమౌళి, మండల తాసిల్దార్ నాగరాజు పాల్గొన్నారు.

అదనపు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని మద్దినాయనపల్లి సబ్ స్టేషన్ లో విద్యుత్ శాఖ అధికారులు శనివారం 1.09 కోట్ల రూపాయల తో 5 మెగా వాట్ల సామర్థ్యం కలిగిన అధనపు ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్ది నాయన పల్లి సబ్ స్టేషన్ పరిధిలో నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి అదనపు ట్రాన్సార్మర్ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. అదనపుట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడం పట్ల రైతులు , ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈ లు చిన్న రెడ్డప్పరెడ్డి , రవికుమార్ డిప్యూటీ ఈఈ లు జీవన్ కుమార్ రెడ్డి ,నాగరాజు ఏఈలు హరిప్రసాద్, పూర్ణ ,మోహన్, విద్యుత్ సిబ్బంది,తెలుగుదేశం పార్టీ నాయకులు బాలాజీ , ఉమాపతి మరియు ప్రజలు పాల్గొన్నారు.

చంద్రగిరిలో ఘనంగా 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర'

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరిలో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు పులివర్తి నాని, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన వారికి అధికారులు, కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర సాకారం కావాలంటే ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారులు స్వచ్ఛంద సంస్థలు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని నాని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ దివస్, ఈ వేస్ట్ పై రెవెన్యూ, పంచాయితీ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఉపాధ్యాయులు స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర గూర్చి వివరించి వారిని ఇప్పటినుంచి కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యే విధంగా తీర్చిదిద్దాలన్నారు. తడి మరియు పొడి చెత్తలు, పాడైన ఎలక్ట్రానిక్స్ పరికరాలను చెత్త సేకరణను ఎమ్మెల్యే నాని, ఎస్పీ హర్షవర్ధన్ రాజు వాహనంలో వేశారు. నేటి పిల్లలే రేపటి భావిభారత పౌరులు మీరు ఆదర్శంగా ఉండి మిగతా వారిని జాగృతం చేయండని పిలుపునిచ్చారు. గత వైసిపి ప్రభుత్వం పాలనలో మురుకి ఆంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దారు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దుతున్నామని నాని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ 2047 పెట్టి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారని ఇల్లు శుభ్రపరచుకోవడమే కాదు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు.

ముఖ్యమంత్రి కళ సాకారంలో మనం భాగస్వామ్యం అవుదామని నాని పిలుపునిచ్చారు. చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛత హీ సేవ 2025 కార్యక్రమంలో పాల్గొని ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేసారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులతో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. టవర్ క్లాక్ వద్ద మానవహారం నిర్వహించి ప్లాస్టిక్ వ్యర్థాలపై కలిగే అనర్థాలను తెలియజేశారు. శ్రీ కోదండరామ రాముల వారి గుడి నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు స్వర్ణ- ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వెల్లంపల్లి ఎస్‌టిసి ప్రాథమిక పాఠశాలలో స్వచ్ సేవ-స్వచ్ ఆంధ్ర

విశాలాంధ్ర-దక్కిలి: దక్కిలి మండలం లోని వెల్లంపల్లి ఎస్‌టిసి ప్రాథమిక పాఠశాల ఆవరణంలో, పుర వీధుల్లో చీపురుతో చెత్త పోగు చెసి శుభ్రత పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రధానో పాధ్యాయులు దూడల పెంచలయ్య తెలియజేసారు. ఈ సందర్భంగా దూడల పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మెరకు, తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలతో దక్కిలి మండల విద్యాశాఖ అధికార్ల మార్గదర్శకాల ప్రకారం శనివారం పాఠశాల ఉపాధ్యాయులు పిచ్చుక తేజో వర్మ అద్వార్యంలో, పాఠశాల ఎస్ఎంసి చెర్మన్ గురకల కామేశ్వరి, శానిటేషన్ వర్కర్ వనమ్మ, ఎండిఎం ఏజెన్సీ జింకల వరలక్ష్మీ లతో కలిసి పుర వీధుల్లో,పాఠశాల ప్రాంగణంలో, చీపురుతో చిమ్మి, చెత్తను పోగు చేసి, పాఠశాలకు దూరంగా పారి వేయడం జరిగిందని ఈ చెత్త పై అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేసారు.

టీడ్కో గృహాలకి రుణాలు పొందండి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మునిసిపల్ కార్యాలయము నందు టిడ్కో గృహాల యొక్క బ్యాంక్ పాయింట్ పర్సన్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహిం చడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రవీంద్ర మాట్లాడుతూ గతంలో టిడ్కో లోన్స్ మంజూరు అయి రిజిస్ట్రేషన్స్ కానీ, మార్ట్ గేజ్ పూర్తి కానీ లబ్ధిదారులను పిలిపించించి మార్టిగేజ్‌లు పూర్తి చేయించాలని తెలిపారు. రేజిస్ట్రషన్ పూర్తి అయిన లబ్ధిదారులకు బ్యాంక్ లోన్ ప్రాసెస్సింగ్ ప్రారంభించాలని తెలిపారు. అదేవిధంగా ఆర్.పి లు అందరూ మెప్మా ఆన్లైన్ అప్లేషన్స్ సమర్థవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఎం.ఎస్.ఎం. ఈ స్కీమ్ ద్వారా ఎక్కువ మంది వ్యాపారం చేసుకునేలా పొదుపు సంఘ సభ్యులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఓ రామ సుబ్బారావు, సిటీ మిషన్ మేనేజర్ పెంచలయ్య, కమ్యూనిటీ ఆర్గనైజేర్లు చందన, లత, ఉష, అర్పిలు లక్ష్మి, సుజాత, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

శివాలయంలో మహా కుంభాభిషేక వేడుకలు

విశాలాంధ్ర-తడ: మండల పరిధిలోని తడ కండ్రిగ బోడిలింగాల పాడులో వెలసి ఉన్న శ్రీ భువనేశ్వరి సమేత భువనేశ్వర స్వామి ఆలయ పునరుద్ధరణ అష్ట బంధన మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం తెల్లవారుజామున ఆలయం వద్ద ప్రతిష్టించిన శిలలకు గణపతి పూజ వేద పారాయణం రుద్ర పారాయణం షట్ పాత్ర ప్రయోగం గణపతి లక్ష్మీ సుబ్రహ్మణ్యేశర స్వామి అష్ట దిగ్పాలన మహా మృత్యుంజయ హెూమాలు రుద్ర హెూమం సుదర్శన హెూమం పూర్ణాహుతి మంత్రపుష్పం పండితుల ద్వారా వేద పారాయణం నిర్వహించారు. సాయంత్రం విగ్రహ ప్రతిష్ట కరికోలం మహా కుంభాభిషేకం సయ్యాధివాసం రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో గురుహెూర యందు గోపుర కలస ప్రతిష్ట నూతన విగ్రహాల ప్రతిష్ట అష్ట బంధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఆదివారం తెల్లవారుజామున నుండి గణపతి పూజ బాలికపూజ కన్యా పూజ సువాసన పూజ ప్రాణ ప్రతిష్ట బింబశుద్ధి స్వామి అమ్మవార్లకు రక్షాబంధనం నాడిసంధానం హెూమం పరివార దేవతల హెూమం ధన్వంత్రి హెూమం మృత్యుంజయ హెూమం నామకరణ ప్రతిష్టాత్మ హెూమం మహా పూర్ణాహుతి మంత్రపుష్పం చతుర్వేద పారాయణం యాత్ర దానం కలస ఆలయ ప్రదక్షిణం గోపుర శిఖరం మహాకుమాభిషేకం స్వామివారికి అమ్మవారికి నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహకులు తెలియజేశారు.

దక్కిలిలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినేన్స్ పై విజయోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-దక్కిలి: ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ పై దక్కిలి లో విజయేక్ష వసంబరాలు జరుపుకోన్నట్లు మాదిగ ఉద్యోగ సమాఖ్య సీనియర్ నాయకులు మరియు మహాజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర జన రల్ సేక్రటరి దూడల పెంచలయ్య తెలియజెసారు. ఎంఆర్పి ఎస్ వ్యవ స్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పోరాటం వలన ఆంధ్రప్రదేశ్ కూట మి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమ లు కొరకు ఆర్డినెన్స్ ఇచ్చిన సంద ర్భంగా మాదిగ ల 30 సంత్సరాలు కల నిరవేరిన సంతోషం తో దక్కిలి కమ్మ పల్లి సెంటర్ యందు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ కు ప్రధాన మం త్రి నరేంద్ర మోదీ కి ఆంధ్రప్రదేశ్ ము ఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడకి, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కి ఘనంగా పాలాభి షేకం జరిగింది. ఈ సందర్భంగా మాదిగ ఉద్యోగ సమాఖ్య సీనియర్ నాయకుడు మరియు మహాజన టీ చర్స్ అసోసి యేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ దూడల పెంచలయ్య మాది గ మాట్లాడుతూ 1994 వ సంత్సర ము లో ప్రకాశం జిల్లా ఈదిమూడి గ్రామం లో 20 మంది మాదియువ కులతో పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఏర్పాటు చేసిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అంచెలం చలుగా భారత దేశ స్థాయికి ఎదిగినది అం టే గొప్ప పోరాట వీరుడు విజయ సారధి మంద కృష్ణ మాదిగ ఒక్కడే ఈ ఎస్సీ వర్గీకరణ విజయం అని, ఆయన పోరాట ఫలిత మేనని మాదిగ ఉద్యోగ సమాఖ్య సీనియర్ నాయకుడు మరియు మహాజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ దూడల పెంచ లయ్య దక్కిలి జరిగిన పాలాభిషేక విజయోత్సము తెలిపారు. అదే క్రమంలో కూరాళ్ల ప్రజా సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గద్దల మునెయ్య మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఒక మాదిగ లకే నాయ కుడు కాదు సబ్బంద జాతుల నాయుకుడు అని చెప్పినాడు. ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగుల పెన్షన్, గుండె జబ్బుల పిల్లలు పోరాట ఆకలి కేకలు పోరాటం వృథావ్య పెన్షన్ అనేక ఉద్యమం పోరాటం చేసిన పోరాట యోధుడు మంద కృష్ణ మాదిగ అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పొదిలి రమణయ్య(జెరాక్స్) శేషం పెం చలయ్య, గద్దల మోహన్, కరివం శీనయ్య, శేసం మహేష్, వెంకట రమణ, కుమ్మరి గుంట మస్తాన్, ప్రసాద్, గద్దల ముని తేజ, గోపాల్, గిరిజన నాయుకులు చెంచు కృష్ణ, జయ పాల్, పాపయ్య పాలాభిషేక విజయోత్సవంలో పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

విశాలాంధ్ర-తడ: ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలంటూ కాసిం గాడు కుప్పం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు శనివారం గ్రామ వీధుల్లో ర్యాలీ చేపట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పల్లం రఘురామయ్య ఆధ్వర్యంలో విద్యార్థులచే గ్రామ వీధులలో ర్యాలీ చేపట్టి 6 మంది విద్యార్థులను పాఠశాలలో చేరేటట్లు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం 2025-26 నుండి కాసింగాడు కుప్పం ప్రాథమికొన్నత పాఠశాల నుండి ఉన్నత పాఠశాల మరియు మోడల్ ప్రైమరీ పాఠశాలగా మారబోతున్న కారణంగా కొత్తగా విద్యార్థులను చేర్చుకొనుటకు ఈ ర్యాలీ చేపట్టామని గ్రామం నుండి 6 మంది విద్యార్థులు నేడు పాఠశాలల్లో చేరారని గ్రామస్థులు ఈ ర్యాలీని దిగ్విజయం చేశారని ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కలీముల్లా పద్మజారాణి, సుధాకర్, తిరుపతి, విఎస్ఆర్ దాస్, సుబ్రహ్మణ్యం, సంధ్యారాణి, గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సింగిల్ నెంబర్ లాటరీ నిర్వాహకులపై మెరుపుదాడి

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో సింగిల్ నెంబర్ లాటరితో ప్రజలు, యువత ఈ మట్కా (సింగిల్ నెంబర్) అడి నష్టపోతూ, యువత చెడు మార్గాల వైపు వెళతారు. వెంకటగిరి లోని పలు సెంటర్లలో ఎస్ఐ సుబ్బారావు ఆధ్వర్యంలో సింగ నెంబల్ లాటరీ నిర్వాహకులపై.. మెరుపు దాడిలో 8 మంది నిర్వాహలను అదుపులోకి తీసుకున్నారని సిఐ ఎవి వేంకటరమణ మిడియా సమా వేశంలో తెలియజెసారు. మిడియా సమావేశంలో సిఐ ఎ.వేంకట రమణ మాట్లాడుతు సింగిల్ నెంబర్ ఆట నిర్వాహకులను పెట్టుకోవాలని ఎస్ఐ సుబ్బారావు, సిబ్బందితో నిఘా వుంచి పోలెరమ్మ సందులో 8 మంది నిర్వాహకులను అదుపులో తీసుకోవడం జరిగిందని,వారి వద్ద నుంచి సుమారు 26.200 రూపాయలు నగదు, 51 పేపర్ స్లిప్స్ స్వాధీన పరుచుకున్నారని తెలియ జెసారు. నిందితులు వేంకటగిరి కాం పాళెంకు చెందిన చింతల పోడి శ్రీనివాసులు (చక్రి) వేంకటగిరి ఎన్‌టిఆర్ కాలనికి చెందిన మిసాల నాగేశ్వరావుబీవేంకటగిరి తొలుమిట్టకు చెందిన షేక్ బషీర్, బంగారు పేటకు చెందిన షెక్ బాబు షాబ్, కాంపాళెం పుట్టూరు సుబ్రమణ్యం, బంగారు పేట దక్షిణాది సుబ్రమణ్యం వేంకటగిరి ములాశాలి వీధికి చెందిన తిరు వదుల మొరళి, వేంకటగిరి అంబెడ్క ర్ కాలనికి చెందిన దొంతు మస్తాన్ల ను అదుపులో తీసుకోని ఏపి లాటరి యాక్ట్ క్రింద కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు.

రోటరీ వ్యవస్థాపకులు పాల్ హరీస్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు రోటరీ క్లబ్ ఆధర్యంలో స్థానిక ఎఎఆర్ రోటరీ భవనంలో రోటరీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు స్వర్గీయ రోటేరియన్ పాల్ హరీస్ 157వ జయంతి వేడుకలు జరిగాయి. రోటేరియన్స్ అందరూ వారికి అంజలి ఘటించి, కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రెండు వాటర్ కూలర్లు అందచేశారు.. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ వ్యవస్థాపకులు స్వర్గీయ పాల్ హరీస్ జయంతి సందర్భంగా గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రికి వాటర్ కూలర్లు రోటరీ క్లబ్ ద్వారా ఇవ్వడం చాలా ఆనందంగా ఉందనితెలిపారు. ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరించిన శివ రామిరెడ్డి ని అభినందించారు. పాల్ హరీస్ ను యువత ఆదర్శంగా తీసుకొని, సేవా కార్యక్రమాల వైపు దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి జి.జి.నాయుడు, పిడీజి మునిగిరీష్, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ బి.దశరథరామిరెడ్డి, మయూరి శ్యామ్ యాదవ్, రోటేరియన్స్ రఘురామిరెడ్డి, బాలకృష్ణ రాజు, కిరణ్ చక్రవర్తి, రవీంద్ర రెడ్డి, రాంప్రసాద్, సురేష్, రవికుమార్, పి.కృష్ణ,బలరాం రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

గోవిందధామం పనులు పరిశీలించిన ఎంఎల్ఏ నాని

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరిలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గోవిందధామంలో జరుగుతున్న పనులను కూటమి నాయకులతో కలిసి శనివారం స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని పరిశీలించారు. గోవింద దామంలో జరుగుతున్న పనులపై ఆయన కమిటీకి కొన్ని సూచనలు చేసారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులను, గుత్తేదారును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు వీరంగారి రమేష్ రెడ్డి, కార్యదర్శి నాగరాజ నాయుడు, కోశాధికారి ఓంకార్, తెదేపా మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూసేకరణపై జీవో ఎంఎస్ నెంబర్ 39 రద్దు చేయాలి

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలంలోని ఇరుగులం, కొల్లడం, పెద్ద ఈటిపాకం, రాళ్లకుప్పం గ్రామా ల్లో ఏపీఐఐసీ ద్వారా భూములు సేకరించడానికి ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 39 ఉత్తర్వును రద్దు చేయాలని సంబంధిత రైతులు పలువురు ఇంచార్జ్ తహసిల్దార్ రాజశేఖర్కు వినతి పత్రం సమర్పించారు. శనివారం దాదాపు 30 మంది రైతులు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ రాజశేఖర్ను కలిసి భూసేకరణను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఇరుగులం రైతులు విజయ్ శంకర్ రెడ్డి, కాశీప్రతాపరెడ్డి మాట్లాడుతూ రైతుల అభిప్రాయాలు తెలుసుకోకుండా భూసేకరణకు ప్రభుత్వం పూనుకోవడం సమంజసం కాదన్నారు. ఏకంగా 2583 ఎకరాలను సేకరించడానికి ప్రభుత్వం 39 జీవోను ఇవ్వడం రైతులను అన్యాయం చేయడమేనన్నారు. మా ప్రాంతంలో చెరువుల కింద సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములు అన్నారు. పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తూ ఇక్కడ రైతులు బతుకు జీవనం కొనసాగిస్తున్నట్టు వారు గుర్తు చేశారు.రెండు పంటలు పండే భూములను తీసుకోవద్దని భూసేకరణ చట్టంలో ఉందన్నారు. పైగా 2006లో ఆర్థిక మండలి ఏర్పాటు సమయంలో చేపట్టిన భూసేకరణలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి రైతులు హైకోర్టును ఆశ్రయించడంతో భూసేకరణ నుంచి మా గ్రామాలను తప్పించారన్నారు. అప్పట్లో భూములు ఇచ్చిన రైతులు మరోచోట భూములు కొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. గత దశాబ్దంగా ఈ ప్రాంతంలో భూముల రేట్లు విపరీతంగా పెరిగిందన్నారు. ప్రస్తుతం మార్కెట్ ధర ఒక ఎకరా 50 లక్షలు నుంచి రెండు కోట్ల రూపాయల వరకు పలుకుతున్నట్టు వివరించారు. అందువల్ల భూములు ఇవ్వడానికి ఏ రైతు కూడా సిద్ధంగా లేదని వారు స్పష్టం చేశారు. భూ సేకరణ ప్రక్రియను వ్యతిరేకిస్తున్నట్టు వారు ప్రకటించారు. అనంతరం రైతులు సూళ్లూరుపేటకు వెళ్లి ఇదే అంశంపై ఆర్డీవో కిరణ్మయికి వినతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఇరుగులం రైతులు సుశీల్ కుమార్ రెడ్డి, శ్రీరామచంద్రారెడ్డి, జయశంకర్ రెడ్డి బాలసుందరం రెడ్డి, బాలాజీ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,రఘునాథ రెడ్డి, మునికృష్ణారెడ్డి, శశికిరణ్, మనిశెట్టి, సరవన, కొల్లడం రైతులు నిరంజన్ రెడ్డి, రవి రెడ్డి, రాజ, మునికుమార్, రాళ్ల కుప్పం రైతులు మురళినాయుడు, జైచంద్రనాయుడు, ధనంజయనాయుడు, హరి, పెద్దఈటిపాకం రైతులు రాజేష్, రజనీకాంత్, రామకృష్ణయ్య, మనోజ్, సదాశివం పాల్గొన్నారు.

కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో స్వచ్ఛఆంధ్ర

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో జిడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమం ఎంపీడీవో చంద్రమౌళి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్ తో కలిసి చెత్త, ఎలక్ట్రానిక్ వస్తువులను తొలగించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో చెత్త లేకుండా చూడాలని పేర్కొన్నారు. పరిశుభ్రంగా ఉంటే మన గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం చంద్రబాబు నాయుడుతోనే అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు కట్టబెట్టడం జరిగిందన్నారు. మే నెలలో తల్లికి వందనం పథకం అమలు అవుతుందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మండల అభివృద్ధికి మండల శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. స్వయంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఎంపీడీవో టి.చంద్రమౌళి ఆధ్వర్యంలో చెత్తను ఊడ్చి కాల్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, కార్యదర్శి రాజేంద్రరెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర రాజు బీసి సంఘం అధ్యక్షులు రవి యాదవ్ మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్ మాజీ అధ్యక్షులు వాసుదేవరెడ్డి టిడిపి నాయకులు రాజా, యోనా, సోమశేఖర్ యాదవ్ సందని,జగన్నాథం దస్తగిరి, రవిరాజు చంద్రమౌళి రమేష్ కుమార్ రెడ్డి శ్రీనివాసులు యాదవ్ అన్నామలై,మోహన్ గణేష్ రాజు, మురళి దామోదరం జనసేన పార్టీ ఇంచార్జ్ పొన్నా యుగంధర్,తహసీల్దార్ నాగరాజు, ఈవోపిఆర్డి నాగరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే హామీతో ముగిసిన నిరాహార దీక్ష

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: సిపిఐ పోరాటం 40వ రోజు రిలే నిరాహార దీక్ష ఫలితంతో సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఇచ్చిన హామీతో మహిళలు నిరాహార దీక్ష విరమింపజేశారు. మండల కేంద్రంలో కనమనంబేడు గ్రామస్తులు ఇంటి స్థలాలు కొరకు రిలే నిరాహార దీక్ష శనివారం నాటికి 40 రోజులు కావస్తున్నది. సమస్య పరిష్కారం కోసం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అధికారులతో సంప్రదింపులు చేసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న గ్రామస్తులకు మజ్జిగ, నిమ్మరసంతో హామీ ఇచ్చి దీక్ష నుంచి వారికి గృహాలకు సాగనంపారు. కనమనంబేడు రెవెన్యూ లెక్క దాఖలాలో సర్వే నెంబర్ 252, 253, 254 లలో ఉన్న భూమి స్థానికేతులు భూ కబ్జా చేయడంతో గ్రామస్తులు అడ్డుకొని ఇంటి స్థలాల కోసం సిపిఐ నాయకుల మద్దతుతో పోరాటం చేపడుతున్నారు. గ్రామస్తుల సమస్యలు విన్న ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ నిజమైన అర్హత కలిగినటువంటి వారికి ఇంటి స్థలాలు పంపిణీ చేయడంలో జిల్లా అధికారులు చొరవతో కచ్చితంగా అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇంటి స్థలం మంజూరు చేసే బాధ్యత నాదే అంటు హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు పోరాట ఫలితంతో సమస్య పరిష్కార దిశగా చేయడం హర్షదాయకమంటూ వారు ఆనందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్, మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో త్రివిక్రమ్ రావు, ఎస్సై విశ్వనాథ నాయుడు, భూ పోరాట కమిటీ నాయకులు పాల్గొన్నారు.

చిత్తూరులో టెక్స్ టైల్స్ పరిశ్రమలు

చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

విశాలాంధ్ర-చిత్తూరు: రానున్న రోజుల్లో చిత్తూరు సీఎంసీ ప్రాంతంలో 10-15 కంపెనీలు ఏర్పాటు కానున్నాయని. చిత్తూరు జిల్లా యువతకు చిత్తూరులోనే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటు న్నారని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. శనివారం పీవీకేన్ కళాశాలలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాను ఎమ్మెల్యే ప్రారంభించారు. త్వరలో చిత్తూరులో టెక్స్ టైల్స్, డివిఆర్ బైక్స్, క్యాడ్బరీ చాక్లెట్ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, టెక్స్ టైల్స్, ఇండస్ట్రియల్ ద్వారా యువతకు స్థానికంగానే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆముద, చూడా చైర్పర్సన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర-పూతలపట్టు: చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ అనే కార్యక్రమం లో పూతలపట్టు మండలం పూతలపట్టు గ్రామంలో ఇల్లు టీచర్స్ పంచాయతీ అధికారులు సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. నేను నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తానని నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్రత ఆంధ్ర ప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని ఈరోజు పరిశుభ్రత గురించి నేను నేను వేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ ఈరోజు నుండి నాతోటి వారికి స్వచ్ఛతపై మరియు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించడానికి శాస్త్రీయంగా తొలగించడం పై అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్లో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీసిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నాను.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛ ఆంధ్రను నిర్మిస్తాం పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకుందాం అనే నినాదం తో సంబంధిత ఉద్యోగులు తమ కార్యాలయాలను పరిశు భ్రపరచుకున్నారు. దీనిలో భాగంగా మండల రెవిన్యూ కార్యాలయ ము నందు రెవెన్యూ సిబ్బంది తమ కార్యాలయం పరిసర ప్రాంతా లలో చెత్తాచెదారం ఏరి వేస్తూ పిచ్చి మొక్కలను తొలగించడం, ఎండుటాకులను ఉడ్చగా చేసి కాల్చి వేయడం జరిగినది. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం తమ తమ కార్యాలయాలను శుభ్రంగా ఉంచుతున్నట్లు రెవెన్యూ అధికారి డిప్యూ టీ తాసిల్దార్ రామమూర్తి ఈ సందర్భంగా తెలియజేశారు. స్వచ్ఛ్ ఆంధ్రలో భాగంగా మండల ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ కడప నత్తంలో నిర్వహించిన స్వచ్ఛంద్రా కార్యక్రమంలో పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం మండలం కేశవకుప్ప నికి చెందిన గోపాల్ రాజు కొన్ని నెలలగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్నారు. అయితే విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ థామస్, రైతు నాగేశ్వరరాజు తీసుకొని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి చెప్పడం ద్వారా స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు 10 లక్షల రూపాయల అందించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో 10 లక్షల రూపాయల చెక్కును గోపాల్ రాజుకు అందించడం జరిగింది. అనంతరం గోపాల్ రాజు మాట్లాడుతూ తాను ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటానని, అదేవిధంగా ఎమ్మెల్యే థామస్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి మాజీ సర్పంచ్ రవి రాజు పలువురు పాల్గొన్నారు.

చంద్రబాబు జన్మదినం ఘనంగా నిర్వహిస్తాం

విశాలాంధ్ర-వెంకటగిరి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా మన వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణసూచనలతో రాష్ట్ర పార్టీ కార్యదర్శి లిగంగోడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు పార్టీ కార్యాలయం నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి వెంకటగిరి గ్రామ దేవత పోలేరమ్మ తల్లి గుడి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి, తర్వాత బాల సదన్ లో పిల్లల తో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు వెంకటగిరి మండలం లోని అన్ని కమిటీల నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు పప్పు చంద్రమౌళి రెడ్డి కోరారు.

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహన

విశాలాంధ్ర-వి.కోట: దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా శనివారం మండల కేంద్రంలో ప్రజలకు పాఠశాల విద్యార్థులు, ఐసిడిఎస్ సిబ్బంది, అఖిల పక్ష నాయకుల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంతకు మునుపు పట్టణ ప్రధాన వీధిలో పారిశుధ్యం పై ర్యాలీ చేపట్టి స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కు సంబంధించి ప్రమాణం చేశారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీడీవో ఈశ్వరన్ మాట్లాడుతూ ప్రతి నెల పాడైపోయిన ఒక్కో వస్తువుల సేకరణ చేపట్టి చెత్తతో సంపద కేంద్రానికి తరలించి వాటిని నిర్వీర్యం చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు, వి. కోట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఆర్. ధీరజ్, మాజీ జెడ్పీటీసీ చేదప్ప, పంచాయతీ 5 వ వార్డు సభ్యులు కుమార్ రాజు, తెదేపా పట్టణ కార్యదర్శి సతీష్, పాల వెంకట్రామప్ప, ఇవో పిఆర్డి నరేష్, పంచాయతీ కార్యదర్శి శివశంకర్ పాల్గొన్నారు.

పేదల ఇళ్లకు మీటర్లు ఇవ్వొద్దనడం దుర్మార్గం..!

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :"కొత్తగా కట్టుకున్న ఇళ్లలో.. చీకటి బ్రతుకులు బ్రతుకుతున్నాం.. విద్యుత్తు మీటర్లు ఇవ్వకుండా గత పది నెలలుగా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు.. పంచాయతీ నుంచి నో అబ్జెక్షన్ ఇచ్చినా మీటర్లు ఇవ్వడం లేదు.. గత ప్రభుత్వంలో అందరికి మీటర్లు ఇచ్చారు.. ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదు..? పంచాయతీకి పన్నులు కట్టాం.. మరి మా సౌకర్యాలు మాట ఏమిటి..? రాత్రిళ్లు ఇంటి నుంచి బయటకు రావాలంటే భయం భయంగా అడుగులు పెడుతున్నాం.. విష సర్పాలు మధ్యన జీవనం సాగిస్తున్నాం.. ఎన్నికలకు ముందు వచ్చి మీ అందరికి న్యాయం చేస్తామని మాట ఇచ్చారు.. ఇప్పుడు నిరుపేదలమైన మా అందరినీ చీకట్లో గడిపేలా చేస్తున్నారు.. మీరు మంచి చేస్తారని ఆశపడ్డాం.. మా బ్రతుకులు ఇలా చేస్తారనుకోలేదు..వారం రోజుల లోపు మీటర్లు ఇవ్వకుంటే కరెంటు కార్యాలయాల ముందు పేదలకు చేస్తున్న అన్యాయానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడతాం" అంటూ తుమ్మలగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని ఇళ్లు కట్టుకున్న బాధితులు, స్థానిక ప్రజాప్రతినిధులు మీడియా ముందు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.తుమ్మలగుంట గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు శనివారం సర్పంచ్ సుబ్బరామిరెడ్డి, ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, ఎంపీటీసీ బుజ్జమ్మలు పేదలకు జరిగిన అన్యాయం గురించి బాధితులతో కలసి మీడియా ప్రతినిధులకు వివరించారు.పేదరికంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తాము అప్పులు చేసి రేకులతో ఇళ్లు నిర్మించుకుంటే అందులోకి విద్యుత్తు సరఫరా ఇవ్వకపోవడం సమంజసం కాదని బాధిత మహిళలు అవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో అందరికీ మీటర్లు ఇచ్చారని, ఇప్పుడు మీటర్లు ఇవ్వడానికి ఏలాంటి అభ్యంతరం లేదని పంచాయతీ తరపున ఇచ్చిన నో అబ్జక్షన్ సర్టిఫికెట్లు మంజూరు చేసియున్నా విద్యుత్తు మీటర్లు ఇవ్వొద్దని చెప్పడం సమంజసం కాదన్నారు.గత ప్రభుత్వంలో 200మందికిపైగా ఇళ్లు కట్టుకున్న నిరుపేదలకు విద్యుత్తు మీటర్లు ఇంటికి తీసుకువెళ్లి ఇచ్చామన్నారు.ప్రభుత్వం మారిన తరువాత పది నెలల్లో ఒక్క మీటరు కూడా ఇవ్వలేదని, లక్షలు ఖర్చు పెట్టి కొత్తగా ఇళ్లు కట్టుకున్న పేదల బ్రతుకులను చీకటిమయం చేశారని ఆరోపించారు. పంచాయతీకి పన్నులు కట్టి, విద్యుత్తు మీటర్లకు డబ్బులు చెల్లించి చీకట్లో మగ్గుతున్న వారికి న్యాయం జగరకుంటే బాధితుల్లో తిరుగుబాటు మొదలవుతుందన్నారు.ఇళ్లు కట్టుకుని విద్యుత్తు మీటర్ల కోసం ఎదురుచూస్తున్న పేదలందరికీ వారం రోజుల్లో విద్యుత్తు మీటర్లు పంపిణీ చేయకుంటే పేద ప్రజలకు చేస్తున్న అన్యాయం,అనైతిక చర్యలను ఎండగడుతూ, పేదల ఇళ్లలో చీకట్లు నింపిన విద్యుత్తు అధికారుల తీరుకు వ్యతిరేకంగా విద్యుత్తు శాఖ కార్యాలయాల ముందు ఆందోళనలు చేయడానికి సిద్ధంగా వున్నామని వారు హెచ్చరించారు.

శాస్త్రోక్తంగా శనీశ్వరస్వామికి తైలాభిషేకం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నువ్వుల నూనె, మంచినూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పలు పుష్పాలతో విశేషంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంపై ఏసీబీ అధికారుల దాడులు

విశాలాంధ్ర – సోమల : పుంగనూరు నియోజకవర్గం లోని సదుం మండలం తహసిల్దార్ కార్యాలయంపై ఏసీబీ అధికారుల శనివారం దాడులు నిర్వహించారు. షఫీ ఉల్లా అనే రైతు దగ్గర నుంచి 75 వేలు లంచం అడిగిన తహశీల్దార్ హుస్సేన్, అమ్మగారిపల్లి పంచాయతీ విఆర్వో మహబూబ్ బాషా. విఆర్వో లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ.డిఎస్పి విమల కుమారి. తహసీల్దార్ వీఆర్వో ను విచారిస్తున్న ఏసీబీ డీఎస్పీ.విమల కుమారి

రోజా దిష్టి బొమ్మ దహనం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ను విమర్శించడాన్ని నిరసిస్తూ శనివారం శ్రీకాళహస్తిలో మాజీ మంత్రి ఆర్కే రోజా దిష్టి దహనం చేశారు. జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో పట్టణంలోని పెళ్లిమండపం వద్ద ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా రోజా దిష్టిబొమ్మకు జనసేన నేతలు చెప్పుల హారం వేశారు. అంతేగాకుండా దిష్టిబొమ్మను చెప్పులతో కొడుతూ నిరసన వ్యక్తం చేశారు. రోజాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పవన్ కళ్యాణ్ ను విమర్శిస్తే సహించమని వారు హెచ్చరించారు. చిల్లరగా మాట్లాడితే నగరిలో రోజా ఇంటిని ముట్టడించి బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో కావలి శివకుమార్, పేట చంద్రశేఖర్, తోట గణేష్, చిన్న తోటి నాగరాజు, చంద్రశేఖర్ రావు, లక్ష్మి, రాజ్యలక్ష్మి , నితీష్, వెంకట రమణయాదవ్, లక్ష్మణ్ యాదవ్, శీను, వినోద్, లక్ష్మణ్, మహేష్, సురేష్, దుమ్ము, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభ మైన వసంతోత్సవాలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శని వారం వసంతోత్సవాలను టీటీడీ ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి శుద్ధి తోమాల, పంచాగశ్రవణం వంటి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మధ్యాహ్నం 2.30 నుంచి 3.30 గంటల నడుమ ఉత్సవ మూర్తులకు వేద పండితులు వేద మంత్రాల నడుమ స్నపనతిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ సమర్పణ చేపట్టారు. అనంతరం అలంకార మండపానికి స్వామి వార్లను వేంచేసి పట్టువస్త్ర, సుగంధభరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి తిరుచి వాహనంపై ప్రతిష్టించి గ్రామ వీధుల్లో మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి 8.45 గంటలకు వేద పండితులు స్వామివారిని జోల పాటలతో ఏకాంత సేవ నిర్వహించి పవళింప చేశారు. ఈ కార్యక్రమంలో సూపడెంట్ ముని సెంకర్, ఆలయ అధికారి సురేష్మమూర్తే,దపండితులు రమేష్, శభరి, గోపాలాచారి,వేదపారాయణులు శర్మ, షరాబ్ బాబు సురేష్ టీటీడీ సిబ్బంది భక్తులు పలువురు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సాగిన రన్ ఫర్ జీసస్

విశాలాంధ్ర -కోట :-గడ్ ఫ్రైడే,ఈస్టర్ పర్వదినాలను పురస్కరించుకొని కోట,వాకాడు,చిట్టమూరు మండలాలకు చెందిన క్రైస్తవ సోదరులు శనివారం కోటలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.కె వి సి పాస్టర్స్ అండ్ లీడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుండి క్రాస్ రోడ్డు వరకు కొనసాగింది.యువత ప్రార్ధనా గీతాలు ఆలపిస్తు ర్యాలీలో పాల్గొన్నారు.

జేఈఈ మేయిన్ -2025 ఫలితాలలో

నారాయణ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర- తిరుపతి : నిన్న విడుదలైన జే.ఈ.ఈ మెయిన్ ఫలితాలలో తమ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించాలని డి.జి.యం కొండలరావు తెలిపారు. ఓపెన్ క్యాటగిరిలో యం.భానుచరణ్ రెడ్డి 158 (ఈడబ్ల్యుస్-7), మణిదీప్ రెడ్డి 274, నిఖిల్ 386, ధనుష్ 466 (ఒబిసి-66), హిమేష్ రాఘవ చంద్ర 502(ఒబిసి-70), కార్తీక్ శ్రీ 1072, యశ్విత 1535, బాలాజీ సాయిచరణ్ 1654, గగనాదిత్య రెడ్డి 2126, వంటి అత్యుత్తమ ర్యాంకులతో పాటు మొదటి 1000 లో 6, మొదటి రెండువేలలో 8, ఐదువేలలో 14, పదివేలలో 24, ఇరవై వేల లో 39, 30 వేలలో 56 ర్యాంకులు ఒక్క ఓపెన్ కేటగిరిలోనే సాధించారని, రికార్డు స్థాయిలో 500 మందికి పైగా విద్యార్థులు అడ్వాన్సుడ్ పరీక్షకు అర్హత సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కోర్ డీన్ శ్రీనివాసరావు, డీన్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ సురేష్ , ఐఐటి ఫ్యాకల్టీ విజయకుమార్, అభిషేక్, చిట్టిబాబు, దుర్గాప్రసాద్, ఎ.జి.యం గోపీచంద్ అభినందించారు.

22 న బ్లాక్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పోషణ పదకం ఐ సి డి ఎస్ ప్రాజెక్టుల యందు ఖాళీగా ఉన్న బ్లాక్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ ఉద్యోగాలను భర్తీ చేయుట కొరకు ఇది వరకు నిర్వహించిన కంప్యూటరు పరీక్ష నందు అర్హత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 22 వ తేది మంగళవారం ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ఐసిడి ఎస్ పి డి వెంకటేశ్వరి చిత్తూరులోనికలెక్టరేట్ నందు ఉదయం 10 గంటలకు, జిల్లా ఎంపిక కమిటీ ద్వారా మౌఖిక పరీక్షలు నిర్వహించబడునని, ఇంటర్వ్యూ కి హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా తమ యొక్క విద్యార్హతలు, ఉద్యోగ అనుభవం, కుల ధృవికరణ, వ్యక్తిగత గుర్తింపు కార్డు లను ఒరిజినల్ ధృవ పత్రాలలో సకాలంలో ఇంటర్వ్యూకి రావలెనని జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారిణి జి. వెంకటేశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అగ్ని ప్రమాదాల నివారణకు అవగాహన

విశాలాంధ్ర- కోట: అగ్ని ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారి హరీష్ పేర్కొన్నారు. కోటపట్టణ పరిధిలోని ప్రభుత్వ వైద్యశాలలో శనివారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా వివిధ రకాల అగ్ని ప్రమాదాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. అలాగే అగ్ని ప్రమాదాల జరిగినప్పుడు చాకచక్యంగా ఏవిధంగా తప్పించుకోవాలో డెమో రూపంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి సిద్దిక్, సిహెచ్ శ్రీనివాసులు,బి వెంకటసుబ్బయ్య,కె.శ్రీహరి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పూతలపట్టు ఎమ్మెల్యే పర్యటన వివరాలు

విశాలాంధ్ర-పూతల పట్టు: ఆదివారం నాడు పూతలపట్టు నియోజకవర్గం లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారి 75వ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న కార్యక్రమాలు వివరాలు. ఉదయం 7 గంటలకు పూతలపట్టు మండలం పి కొత్తకోట సమీపంలోని గురుకుల పాఠశాలలో పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరుగును.తరువాత తొమ్మిది గంటలకు ఐరాల మండలం పాటూరు సంత గేటు లో ఐరాల మండల అధ్యక్షులు గిరిబాబు ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ నారా చంద్రబాబునాయుడు గారు జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ మరియు 200 మందికి అల్పాహారం అదే సమయానికి ఉదయం 9 గంటలకు శ్రీ వరసిద్ది వినాయక స్వామి ఆలయంలో ముఖ్యమంత్రి పేరుతో అభిషేకము ప్రత్యేక పూజలు ఈ కార్యక్రమాన్ని మాజీ ఆలయ చైర్మన్ మన నాయుడు మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు నిర్వహించనున్నారు.కాణిపాకం దేవస్థానంలో ముఖ్యమంత్రి పేరుతో అంతా జరుగు అన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేసి హైరాల జడ్పిటిసి సుచిత్ర కన్నా నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగును. ఉదయం 10 గంటలకు తవణం పల్ల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ జెండా వద్ద మండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరుగును. ఉదయం 11 గంటలకు బంగారుపాలెం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఎంపీ జయప్రకాష్ ఆధ్వర్యంలో వేడుకలు జరుగును ఈ కార్యక్రమాలకు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు

మైటారు బైక్ లనుఢీ - ముగ్గురుకి గాయాలు

విశాలాంధ్ర-బాలాయపల్లి : మోటారు బైక్ లను ఢీ కొట్టిన ఆటో ముగ్గురుకి గాయాల పాలైన సంఘటన శనివారం మండలంలోని మన్నూరు మిట్ట రోడ్డు సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు కథనం మేరకు డక్కిలి మండలం లోని మాటుమడుగు గ్రామానికి చెందిన మోరా వెంకటరత్నయ్య తన కుమార్తెను గూడూరు కళాశాలలో చేర్చేందుకు తనతో పాటు అదే మండలం వెంగమనాయుడుపల్లి గ్రామానికి చెందిన తన బామర్ది బాలగురవయ్య లు కలసి చెరో మోటారు బైక్ పై బయలు దేరి గూడూరు వెళుతుండగా బాలాయపల్లి మండలం లోని మన్నూరు సమీపాన గూడూరు వైపు నుండి వస్తున్న ఆటో అతివేగంతో వచ్చి ఢీకొట్టింది. దీంతో మోటారు బైకు లపై వెళుతున్న బాలగురవయ్య, వెంకటరత్నయ్య కు తీవ్రగాయాలయ్యాయి. వెంకటరత్నయ్య కుమార్తె సంజన కు స్వల్ప గాయాలయ్యాయి. క్షత గాత్రులను 108 వాహనం ద్వారా గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాల గురవయ్య ను మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఉచిత దంత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : విశ్వామిత్ర సర్వీస్ సొసైటీ,సి కె ఎస్ తేజ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో శనివారం తిరుపతి రూరల్ పెరుమాళ్ళపల్లి ఎంపీపీ స్కూల్లో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరానికి అనుహ్య స్పందన లభించింది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్,అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శిరీష రావు పర్యవేక్షణలో సుష్మ,తేజ,జాహ్నవి, స్పందన, తన్మయి ఈ శిబిరంలో సుమారు 50 మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి చికిత్స చేశారు . అలాగే బ్రషింగ్,చిగుళ్ల పరిరక్షణ, దంత సమస్యలు తలెత్తకుండా తీసుకోవలసిన పలు సూచనలను వివరించి అందుకు సంబంధించిన సమాచారాన్ని అందజేశారు. ఈ శిబిరంలో ఎంపిక చేసిన విద్యార్థులకు సికెఎస్ తేజ ఇనిస్టిట్యూట్ లో ఉచితంగా వైద్య సేవలు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో విశ్వామిత్ర సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ కే సుబ్రహ్మణ్యం, ఫిజియోథెరపిస్ట్ విజయ, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు కంప్యూటర్లు వితరణ

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడులో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు వీటు హెల్ప్ యు సంస్థ వితరణ చేశారు. శనివారం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఒక కార్యక్రమంలో కంప్యూటర్లను పాఠశాల పూర్వ విద్యార్థి,ఏఎం పురం గ్రామానికి చెందిన బాలచంద్ర రెడ్డి వితరణ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న పుత్తూరు ఉప విద్యాశాఖ అధికారి శ్రీహస్తి ప్రభాకర్ రాజు,ఎంఈఓ రవి చేతుల మీదుగా 20 కంప్యూటర్లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతికి అందించారు. ఈ నేపధ్యంలో కంప్యూటర్ ల్యాబ్ను ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు వితరణ చేసిన కంప్యూటర్లను విద్యార్థులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి అన్నారు. పూర్వ విద్యార్థి బాలచంద్రారెడ్డి ముందుకొచ్చి కంప్యూటర్లను పాఠశాలకు వితరణ చేయడం పట్ల ఎంఈఓ రవి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

షటిల్ కోర్ట్ ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా రెవిన్యూ అధికారి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మదనపల్లె రోడ్డు లో ఎన్నో ఏళ్లుగా ఉన్న ఫ్రెండ్స్ సెటిల్ అసోసియేషన్ కోర్టును కొంతమంది కక్షపూరితంగా రాత్రికి రాత్రి గత ఏడాది ధ్వంసం చేసి నేలమట్టం చేసిన సంఘటన పాఠకులకు విధితమే ఈ అంశం పైన ఫ్రెండ్స్ సెటిల్ కోర్టు అసోసియేషన్ సభ్యులు పలుమార్లు జిల్లా రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లడంతో శనివారం రోజున జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్ తాసిల్దార్ రాము సర్వేర్ శ్రీనివాస్ నాయక్ ఆర్ ఐ ఫణి కుమార్ వీఆర్వో చందు తో కలిసి ధ్వంసమైన ప్రాంతాన్ని పరిశీలించి రికార్డులను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్ మాట్లాడుతూ రికార్డులన్నిటిని పరిశీలించడం జరిగిందని ఈ స్థలానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని రాబట్టుకుని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి సమస్య పరిష్కరించి ధ్వంసం చేసిన వారిపై చర్యలు చేపట్టి మరల సెటిల్ కోర్టు నిర్మాణం చేసుకునేటట్లు వీలు సెటిల్ కోర్టు సభ్యులకు కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో షటిల్ కోర్ట్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ శరణ్ కుమార్ సి ఎస్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-పుత్తూరు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే అందులో భాగంగా ఏప్రిల్ నెల మూడవ శనివారం ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ అనే ప్రధాన అంశంతో ఈరోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో, ఎన్. ఎస్. ఎస్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈవారం ఈ వేస్ట్ సేకరణ (ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ) ప్రధానాంశం అని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రోడ్లపై ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పాటు చెత్త,ఇతర వ్యర్థాలను పడెయ్యరాదని అన్నారు. పరిసరాల పరిశుభ్రతను పాటించే విషయంలోప్రజలంతా.భాగస్వాములు కావాలని ఇతర వక్తలు తెలిపారు. అనంతరం కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సభలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ కే.శ్రీనివాసులు, వి. బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ వి. వీరయ్య: ఇతర అధ్యాపకులు డాక్టర్ పి. సుజనా డాక్టర్ సి. వెంకట కృష్ణయ్య, డాక్టర్ ఏ. దేవకి డాక్టర్ వి. వాసవి, ఆర్జా నాగేశ్వరరావు, డాక్టర్ జి. తిరుమలయ్య, డాక్టర్ జి. గంగయ్య, డాక్టర్ పి.వెంకటేశం, డాక్టర్ జై. కోటేశ్వరరావు డాక్టర్.వసంత్, డాక్టర్ షర్మిల ఎస్ పద్మావతి తదితర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పైలెట్ ప్రాజెక్టుగా పులివెందుల గ్రామం ఎంపిక

విశాలాంధ్ర – తడ : తిరుపతి జిల్లా తడ మండలం కొండూరు పంచాయతీలోని పులివెంద్ర గ్రామ ప్రజలు భూ రీ సర్వేకు సహకరించాలని తాసిల్దార్ ఎన్ శరత్ బాబు తెలియజేశారు. శనివారం పులివేంద్ర గ్రామంలో జరిగిన గ్రామ సభలో తహసిల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే ప్రాజెక్ట్ లో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా పులివెంద్ర గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, మీ భూమి కి మీ పేరు, ప్రతి భూమికి సరిహద్దులు, ప్రతి భూమికి రికార్డులు, ఈ రీ సర్వే ముఖ్య ఉద్దేశమన్నారు. పై కార్యక్రమంలో సర్వేయర్ డిఐ శ్రీరాములు,మండల సర్వేయర్ పెంచలయ్య, గ్రామ సర్వేయర్లు ఫయాజ్ ,వీఆర్వో నందకిషోర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

పేటలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర

విశాలాంధ్ర– సూళ్లూరుపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట పురపాలక సంఘము పరిధిలో శనివారం ప్రత్యేక టీం అయినటువంటి -వేస్ట్ నిర్వహణపై ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం జరిగినది అని మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య తెలిపారు. అందులో భాగముగా ఈ క్రింద తెలిపిన ప్రత్యేక కార్యక్రమములు చేపట్టడమైనది ఇంటింటి నుండి పారిశుధ్య కార్మికుల ద్వారా -వేస్ట్ సేకరించడమైనది. వార్డు సచివాలయ సిబ్బంది, లు, మెంబర్స్ ద్వారా – వేస్ట్ నిర్వహణపై అవగాహన కల్పించడం జరిగినది. ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల యందు ఈ వేస్ట్ నిర్వహణ ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ వేస్ట్ నిర్వహణ గురించి ర్యాలీ మరియు మానవహారం నిర్వహించడమైనది. ఈ వేస్ట్ ప్రత్యేక నిర్వహణలో భాగముగా ఈరోజు పురపాలక సంఘం పరిధిలో సుమారు 250 కిలోల ఈ వేస్ట్ సేకరించడం జరిగినది. అదేవిధంగా ప్రత్యేకముగా మొక్కలను నాటించు కార్యక్రమములు చేపట్టమైనది. కమీషనర్ తెలిపారు.

విధ్యార్ధులకు ప్రసాదం వితరణ

విశాలాంధ్ర-చిల్లకూరు: తమ్మినపట్నం మెయిన్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఆలయ ఇవో గిరిక్రిష్ణ మరియు చైర్మన్ కోట సతీష్ యాదవ్, సభ్యులు పులిహోర మరియు పొంగలి ప్రసాదాలను శనివారం పంపిణీ చేశారు. ఆలయ ఇవో మాట్లాడుతూ ఇక నుంచి ప్రతి శనివారం విద్యార్థులకు ప్రసాద వితరణ చేయడం జరుగుతుంది అని ప్రకటించారు.

జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాలు నివారించండి

విశాలాంధ్ర– నాయుడుపేట:-తిరుపతి జిల్లా, నాయుడుపేటలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జరుపు కార్యక్రమంలో శనివారం 19వ తేదీ నాడు అగ్నిమాపక కేంద్రం నాయుడుపేట ఇంచార్జ్ డివి రమణయ్య వారి ఆధ్వర్యంలో అవగాహన ప్రోగ్రాముని గవర్నమెంట్ హాస్పిటల్ గోపికృష్ణ హాస్పిటల్ నాయుడుపేటలో నిర్వహించడం జరిగింది వారికి ఎలక్ట్రికల్ ఫైర్స్, గ్యాస్ ఫైర్ సేఫ్టీ పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సవివరముగా చెప్పి డెమో చేసి చూపించడం అయినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ చంద్రకళ , అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక అధికారి డి.వి .రమణయ్య సిబ్బంది ఏ చంద్రబాబు ఏ .సందీప్ ఎం. నాగరాజు కే .రవీందర్ రెడ్డి కే. పోలయ్య హెచ్ .బాలాజీ పాల్గొన్నారు.

ప్రాథమికోన్నత పాఠశాల లో వార్షికోత్సవాలు

విశాలాంధ్ర – పెద్దపంజాణి : మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల తులసమ్మ గుడి నందు పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి లింగాపురం గ్రామ సర్పంచ్ రుద్రమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పాఠశాలల వికాసం ఎంతో అవసరం అని,మన ప్రభుత్వ పాఠశాలలను మనమే బలోపేతం చేసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించడం జరిగింది. నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చేర్పించాలని తెలియచేయడం జరిగింది. అలాగే మంచి నైతిక విలువలు కలిగిన సమాజం ప్రభుత్వ పాఠశాలల విద్యతోనే సాధ్యం అని ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ తెలియచేయడం జరిగింది. తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ మాధవి చేతుల మీదుగా విద్యార్థులకు ప్రగతి పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయులు వినాయక,రషీద్,సురేంద్ర సిఆర్పి లు రాధ,గంగాధర్ ,రమేష్ తల్లిదండ్రుల కమిటీ సభ్యులు మునిరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

అమరావతి ఎదురుగుండా ప్రమాదం

విశాలాంధ్ర-చిల్లకూరు: జాతీయ రహదారిపై శనివారం అమరవతి హెటల్ ఎదురుగా, కోట కు చెందిన మద్దివెంకటేశ్వర్లు అనేవ్యక్తి గూడూరు నుంచి కోట వెళ్తుండగా స్కూటీ అదుపు తప్పడం తో ప్రమాదం జరిగింది. తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం గూడూరు ఆసుపత్రికి తరలించారు. చిల్లకూరు పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

కమలం గూటికి... రావి దేవికాచౌదరి

విశాలాంధ్ర-బాలాయపల్లి : మండలంలోని బాలాయపల్లి గ్రామానికి చెందిన రాజకీయనాయకురాలు రావి దేవికాచౌదరి కమలం గూటికి చేరారు. శనివారం విజయవాడలోని రాష్ట్ర బిజెపికార్యాలయంలోభారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో దేవికాచౌదరి బిజెపి కండువ కప్పుకున్నారు. దేవికాచౌదరి గతంలో వైసిపిపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా కొనసాగుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైసిపికి రాజీనామా చేశారు. ప్రస్తుతం భారతదేశాన్ని ఉన్నతస్థాయిలో తీర్చిదిద్దుతున్న ప్రధాని మోదీ ఆలోచనలకు ఆకర్షితురాలినై, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి అడుగుజాడల్లో నడిచేందుకు తాను బిజెపి పార్టీలోకి వెళ్ళానని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఆమె తెలిపారు.

క్రిస్-సిటీ పనులను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర -చిల్లకూరు: తీరప్రాంతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరియు ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న క్రిస్-సిటీ పనులను శనివారం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని కోరారు. కలెక్టర్ వెంట గూడూరు సబ్-కలెక్టర్ రాఘవేంద్రమీనా , ఏపిఐఐసి ఛీఫ్ ఇంజనీర్ జి. నాగభూ షణం,తిరుపతి జోనల్ మేనేజర్ భరత్ రెడ్డి, తాహశీల్దారు శ్రీనివాసులు ఉన్నారు.

వసతి గృహలను పరిశీలించిన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : తిరుపతిలో నిర్వహించబడుతున్న బాలుర, బాలిక్షల ప్రత్యేక వసతి గృహలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు కమిషన్ సభ్యులు గొండు సీతారాం,కుమారి ఆదిలక్ష్మి త్రిపర్ణ,జంగం రాజేంద్ర ప్రసాద్,బత్తుల పద్మావతిలు ఆకస్మికంగా పరిశీలించారు. వసతి గృహాలలోని పిల్లలతో సమావేశం అయిన కమిషన్ సిబ్బంది, క్రమశిక్షణతోనే విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులను కోరారు. వసతి గృహ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలనీ, తరుచుగా వైద్య పరిక్షల నిర్వహించాలని, అనాధికార వ్యక్తులును వసతి గృహాల్లోకి అనుమతించరాదని కమిషన్ తెలిపారు. భోజనంలో నాణ్యత, విద్య, ఏ కారణాలతో ఈ గృహానికి చేరుకోవాల్సి వచ్చింది, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణపై ఆరా తీశారు, మనో వికాసానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో హెూం సూపరింటెండెంట్ ఎం.త్రినాధరావు నుండి అడిగి తెలుసుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పిల్లల అభివృద్ధి, సంక్షేమానికి విశేష కృషి చేస్తుందని, బాలల హక్కుల అభివృద్ధికి హెూం నిర్వాహకులు తమవంతు సహకారాలు అందించాల్సిందేనని అన్నారు. అలాగే బాలుర వసతి గృహములో పిల్లలతో పరిసరాలు పరిశుభ్రత, దుస్తులు ఉతకడంలోనూ, అలాగే వారితో సున్నాలు వేయించడం వంటి పనులు చేయించడం కమిషన్ దృష్టికి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో బాలల హక్కుల ఉల్లంఘన చర్యలకు పాల్పడితే అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు చేపట్టేందుకు కమిషన్ సిద్ధంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిశీలన గ్రాహాల సూపరింటెండెంట్లు ఎం.శరత్ బాబు, డా జయాశ్రీ, డిప్యూటీ సూపరింటెంట్ వి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రేర్ ఎర్త్స్‌పై 21 నుండి తిరుపతిలో అంతర్జాతీయ సదస్సు

- మూడు రోజులు సాగే సదస్సులో 200 మంది దేశ, విదేశీ ప్రతినిధుల రాక
- విలేకరుల సమావేశంలోఎస్వీయూ వీసీ ప్రొఫెసర్ అప్పారావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భూపతి నాయుడు

విశాలాంధ్ర - తిరుపతి : ఈ నెల 21 వ తేదీ నుంచీ తిరుపతిలో అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. సైన్స్, టెక్నాలజీ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ రేర్ ఎర్త్ అంశంపై మూడు రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఎస్ వి యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం - పద్మావతి యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నాయి. ఈ సదస్సుకు సంబంధించిన వివరాలను ఎస్వీయులో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీసీ ప్రొఫెసర్ సీహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మాదాల భూపతి నాయుడు వెల్లడించారు. ముంబై కి చెందిన రేర్ ఎర్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఈ సదస్సుకు తోడ్పాటును అందిస్తూ ఉందన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే సమాంతర సదస్సుల్లో సుమారు 200 మంది దేశ, విదేశీ ప్రతినిధులు పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పిస్తారని తెలిపారు. మంచి ప్రాధాన్యత కలిగినటువంటి అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఈ సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షించారు సదస్సు నిర్వాహకులు ప్రొఫెసర్ బి దేవప్రసాద్ రాజు ప్రొఫెసర్ ఎన్. జాన్ సుష్మా లను అభినందించారు.అంతర్జాతీయ సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ బి. దేవప్రసాదరాజు మాట్లాడుతూ.. 21వ తేదీ సోమవారం ఉదయం 9:30 గంటలకు సదస్సు ప్రారంభం అవుతుందన్నారు. ఈ ప్రారంభ సభకు పద్మావతి మహిళా యూనివర్సిటీ లోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియం వేదిక కానుందన్నారు. ప్రారంభ సదస్సులో ముఖ్య అతిథులుగా పద్మావతి మహిళా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ వెన్నం ఉమ, ఎస్వీయూ వీసీ ప్రొఫెసర్ సీహెచ్ అప్పారావు నెల్లూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, థాయిలాండ్ కు చెందిన నఖోన్ పాథమ్ రాజ్ భట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జాక్రపాంగ్ కాయిఖో, ఇండోనేషియా కు చెందిన ప్రొఫెసర్ మిత్ర డి జమల్, ఎస్వీయూ పద్మావతి వర్సిటీ రిజిస్ట్రర్లు ప్రొఫెసర్ భూపతి నాయుడు, ప్రొఫెసర్ ఎన్ రజని, రేర్ ఎర్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కార్యదర్శి డాక్టర్ ఎమ్మెల్పీ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సీకే జయశంకర్ , అధ్యక్షుడు డాక్టర్ దీపేంద్ర సింగ్ పాల్గొంటారని ప్రొఫెసర్ దేవప్రసాదరాజు వివరించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మావతి, ప్రొఫెసర్ ఆర్ పి విజయలక్ష్మి, డాక్టర్ ఎంఎల్పీ రెడ్డి, ప్రొఫెసర్ సి కె జయశంకర్, మీడియా డీన్ ప్రొఫెసర్ పిసి వేంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఈ- వేస్ట్‌ను ఇవ్వండి - నగర అభివృద్ధికి సహకరించండి: కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : ప్రమాదకరమైన ఎలక్ట్రానిక్ వేస్ట్ తమకు అందజేసి నగర శుభ్రతకు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర లో భాగంగా శనివారం ఈ-వేస్ట్ సేకరణ, నిర్వహణపై నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మునిసిపల్ కార్యాలయం నుండి శ్రీదేవి కాంప్లెక్స్ వరకు సాగిన ఈ ర్యాలీ ని కమిషనర్ ఎన్.మౌర్య, శాప్ చైర్మన్ రవి నాయుడు, యాదవ కార్పొరేషన్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, ఏపీఎంఐడిసి డైరెక్టర్ విజయకుమార్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ నారాయణ, అధికారులు పాల్గొని ర్యాలీని ప్రారంభించి పాల్గొన్నారు. శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్. మౌర్య మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జనవరి నెలలో పరిశుభ్రత - పచ్చదనం, ఫిబ్రవరి నెలలో వేర్వేరుగా చెత్త సేకరణ, మార్చిలో ప్లాస్టిక్ నియంత్రణ థీమ్ తో ప్రజల్లో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. ఏప్రిల్ నెలలో ఈ-వేస్ట్ నియంత్రణ థీమ్ తో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఎలక్ట్రిక్ దుకాణాల వద్ద వేస్ట్ సేకరించామని అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆర్ఆర్ఆర్ సెంటర్ ను న్యూ బాలాజి కాలనీలోని అన్నా క్యాంటీన్ సమీపంలో ఏర్పాటు చేశామని ఈ-వేస్ట్ ను అక్కడ ఇవ్వ వచ్చునని అన్నారు. అలాగే అన్ని సచివాలయాల వద్ద కూడా ఇవ్వవచ్చునని తెలిపారు. ఇలా సేకరించిన వేస్ట్ ను సురక్షితంగా రీ సైకిల్ చేస్తామని అన్నారు. ప్రజలు ఈ-వేస్ట్ ను మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి కూడా అందించవచ్చునని తెలిపారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. జన్మభూమి, పరిసరాల పరిశుభ్రత వంటి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఈ వేస్ట్ వలన కాలుష్యం పెరుగుతోందని దీన్ని నియంత్రించేందుకు ప్రత్యేక కార్యక్రమం రూపొంచించారని అన్నారు. ఇందులో అందరూ భాగస్వాములై ఎలక్ట్రానిక్ వ్యర్థాల నియంత్రణకు సహకరించాలని అన్నారు. స్వచ్ఛ తిరుపతి సాధనకు అందరూ సహకరించాలని అన్నారు. యాదవ కార్పొరేషన్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, ఏపీఎంఐడిసి డైరెక్టర్ విజయకుమార్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ మాట్లాడుతూ నగరం సుందరంగా, పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి బాధ్యత అన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా, తడి, పొడి చెత్త గా వేరు చేసి నగరపాలక సంస్థ సిబ్బందికి అందించి నగర శుభ్రత కు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈ-వేస్ట్ అందించిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, సర్వేయర్ కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో

విశాలాంధ్ర -తిరుమల కల్చరల్ : పవిత్ర పుణ్య క్షేత్రమైన తిరుమలలో భక్తులు తాము ప్రయాణం చేసే వాహనాల నుండి రోడ్లపై చెత్తను విసరడం మానుకోవాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా శనివారం ఉదయం మొదటి ఘాట్ రోడ్ లోని కుంకాల పాయింట్ (ఆఖరి మెట్టు) వద్ద ఆయన సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ వాహనదారులు ప్లాస్టిక్ కవర్లు, తిను బండారాలు, వాటర్ బాటిళ్లను తీసుకొచ్చి రోడ్ల పక్కన విసిరి వేస్తున్నారని చెప్పారు. దీంతో కొంతకాలంగా పెద్ద ఎత్తున చెత్త పోగయ్యిందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా మొదటి ఘాట్ రోడ్డులో ఈ చెత్తను తొలగించాలని నిర్ణయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 400 మంది టీటీడీ సిబ్బందితో పాటు పోలీసులు, తిరుమల స్థానికులు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమంలో భాగమయ్యారని చెప్పారు. చెత్తను శుభ్రం చేయడంతో పాటు భవిష్యత్తులో రోడ్డుపై చెత్త విసరకుండా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులందరూ ఆ డస్ట్ బిన్ లలో చెత్త వేయాలి తప్పా వాహనంలో ప్రయాణిస్తూ రోడ్డుపై చెత్త విసరడం మంచి పద్ధతి కాదని అన్నారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచేందుకు 6వేల మంది సిబ్బంది నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, వారి కృషిని, తిరుమల పవిత్రతను దృష్టిలో ఉంచుకుని వాహనాల నుండి బయటకు చెత్త విసరడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. భక్తులందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకుని,స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమానికి సహకరించాలని కోరారు.అనంతరం ఆయన ఈ సందర్భంగా దిగువ ఘాట్ మార్గంలో ఎనిమిది ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెత్త తొలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో రాజేంద్ర, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, వీజీవోలు సురేంద్ర, సదాలక్ష్మీ, ఇతర పోలీసు అధికారులు, పలు శ్రీవారి సేవకులు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

మంత్రి ఆనంను సన్మానించిన మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర- నాయుడుపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని మాజీ ఎంపి, సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఘనంగా సన్మానించారు. శనివారం నెల్లూరు నగరం లోని మంత్రి ఆనం నివాసం లో ఆయనను నెలవల సుబ్రహ్మణ్యం మర్యాదపూ ర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి శాలువాలు కప్పి,పుష్పగుచ్ఛాలా అందజేసి ఘనంగా సన్మానించారు. సూళ్లూరుపేట నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించినట్లు సమాచారం. ఆయన వెంట ఉన్న నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్,నాయుడు పేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ,తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఏఎంసి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లు మంత్రి ఆనంకు శాలువాలు కప్పి,పుష్ప గుచ్ఛాలు అందజేసి సన్మానించారు.